భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికార పరిధి
సివిల్ అప్పీల్ సంఖ్యలు. 3264 / 2008

నేషనల్ హై వేస్ అథారిటి ఆఫ్ ఇండియా

....... అప్పీలుదారుడు

వెర్సెస్

మెస్సెర్స్ కేఎంసి కన్స్ట్రక్షన్ లిమిటెడ్ మరియు వేరొకరు

....... ప్రతివాదులు

ఉత్తర్వు

1. ఇట్టి విషయము స్వల్ప పరిధిలో ఇమిడియున్నది. కాబట్టి ఈ అప్పీలును పరిష్కరించుటకు అవసరమైనంతమేర పరిశీలించాలని , దానిని అధిగమించిపోవలిసిన అవసరము లేదని మా అభిప్రాయము.

2. అప్పీలుదారుడైన నేషనల్ హై వేస్ అథారిటి ఆఫ్ ఇండియా , (ఎన్‌హెచ్‌ఏఐ క్లుప్తంగా పిలువబడును) బ్యాంక్ గ్యారంటీని సొమ్ము చేసికొనకుండా నిరోధించు ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేయబడినది. అట్టి ఉత్తర్వులకు వ్యతిరేకముగా ఉన్నత న్యాయస్థానము యొక్క ద్విసభ్య ధర్మాసనము సమక్షములో ఒక అప్పీలుదాఖలు చేయగా, ద్విసభ్య ధర్మాసనము వారు జనవరి 2వ తేదీ, 2007వ సంవత్సరములో వారి ఆక్షేపిత తీర్పులో ఈ విధముగా అభిప్రాయము వ్యక్తపరిచిరి. కక్షిదారులుపరస్పరబాధ్యత విపరీత వివాదముగా పరిణమించి , ఆర్బిట్రల్ ట్రిబ్యూనల్విచారణలో నున్నది.కావున బ్యాంక్ గ్యారంటీని సొమ్ము చేసికొనుటకు అనుమతి నీయకూడదనియు,ఆర్బిట్రేషన్ వ్యవహారము ముగింపునకు వచ్చువరకు లేక పూర్తిగా పరిష్కారము అగువరకు, కాంట్రాక్టరు అట్టి బ్యాంక్ గ్యారంటీనిసజీవముగా ఉంచవలెనని తెలిపినది. పైన

పేర్కొన్నట్టి ఉత్తర్వులను ప్రశ్నించుచు అప్పీలుదారుడైన ఎన్‌హెచ్ఏఐ , ప్రస్తుత అప్పీలు ను దాఖలు చేసెను.

3. మొట్టమొదటిగా, బ్యాంక్ గ్యారంటీని ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ విచారణ ముగింపు వరకు / పూర్తి అగువరకు సజీవముగా ఉంచాలని ఉన్నత న్యాయస్థానము యొక్క ద్విసభ్య ధర్మాసనము వారిచ్చిన ఉత్తర్వుపట్ల ప్రతివాదియైన కాంట్రాక్టరు బాధను కనపరచలేదన్న విషయము రికార్డ్ చేయగోరుచున్నాము. అందువలన అప్పీలుదారుడైన ఎన్‌హెచ్ఏఐ ,బ్యాంక్ గ్యారంటీని నిలిపివేయుటలో అతని చర్య న్యాయమైనదా, కాదా అని పరిశీలించుటకు ఖచ్చితమైన ఆటంకము ఏర్పడినది. బ్యాంక్ గ్యారంటీని సొమ్ముచేసికొనిన అంశము ఈ అప్పీలు లో ఆరోపించబడిన సంగతిని మాత్రము మేము పరిశీలించెదము.

4. విశేషమైన అంతర్గత వివాదములు , కక్షిదారుల హక్కుల గూర్చి విచారణ గౌరవ ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ జరుగుతున్న సందర్భములో , ఉన్నత న్యాయస్థానము అట్టి విచారణలు స్వల్ప వ్యవధిలోనే పూర్తిచేయాలనిడి సహేతుక అభిప్రాయముతో బ్యాంక్ గ్యారంటీ సొమ్ముఅంశము గూర్చి కాకుండా బ్యాంక్ గ్యారంటీని సజీవముగా ఉంచాలని ఉన్నత న్యాయస్థానము వివాదాస్పద ఉత్తర్వు జారీ చేసెను. ఉన్నత న్యాయస్థానము వారు వారి మిక్కిలి విశేషాధికార పరిధి రీత్యా ట్రయిల్ కోర్ట్ న్యాయమూర్తి జారీచేసిన ఇంజంక్షన్ ఉత్తర్వుల పరంగా జోక్యము చేసికొనుట అకారణమనియు, అసమంజసమనియు చెప్పలేము. కాబట్టి , ఇందులో మా జోక్యము అవసరము లేదు. ఉన్నత న్యాయస్థానము వారు ఊహించని మేరకు ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ లో విచారణ పూర్తికాలేదు. మీదు మిక్కిలి విచారణ సాగదీయబడుటవలన ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వులలో ఇమిడి యున్న ప్రాథమిక సూత్రములకు భంగపాటు జరగరాదు అనగా ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ లో విచారణ పూర్తి కానప్పుడు కక్షిదారుల భిన్నమైన అభిప్రాయములు తప్పక కాపాడవలయును. ఇది అందరూ అంగీకరించేవిషయమే. కాబట్టి ఈ

కేసులో జోక్యము చేసుకొనుటకు నిరాకరించుచున్నాము. ఫలితముగా ఉన్నత న్యాయస్థానము వారి తీర్పును సమర్థించుచున్నాము. మరియు ఈ కేసు 2006వ సంవత్సరమునుండి ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ లో పరిష్కారము కొరకు వేచియున్నందున ఆ విషయమును దృష్టి లో పెట్టుకొని అట్టి కేసును త్వరితగతిన పరిష్కరించవలెనని ఆర్బిట్రేషన్ ట్రిబ్యూనల్ వారిని కొరడమైనది.

5. ముందుగా పేర్కొనిన మా పరిశీలన దృష్ట్యా అప్పీలు పరిష్కరించబడినది.

.....న్యాయమూర్తి

(రంజన్ గోగాయి)

.....న్యాయమూర్తి

(నవీన్ సిన్హా)

న్యూఢిల్లీ
30 ఆగష్టు, 2017.

**గమనిక** : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు ఆమె యొక్క స్థానిక భాషలో / అర్ధంచేసుకోవడానికి మాత్రమే పరిమితము ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం . అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆ .ఉపయోగించరాదుంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది .